# సంఘములో స్త్రీ యొక్క పాత్రను గూర్చి బైబిలు ఏమి బోధిస్తుంది?

బైబిలు ప్రకారం మాట్లాడితే, స్త్రీలు బహుముందుకు వచ్చారు. పాత నిబంధనలో, స్త్రీ బహు ప్రత్యేకమైన సృష్టియైయుంది. ఏదెను తోటలో పాపం చేసిన తరువాత, స్త్రీ తన భర్తకు లోబడియుండమని చెప్పబడింది. అయినప్పటికి, దేవుని యొక్క అమరికలో స్త్రీలు గౌరవించ బడ్డారు. దేవుడు కాదు, నరుడే బహు భార్యత్వము, ప్రతికారణానికి విడాకులు, యింకా అలాటివి ప్రవేశపెట్టి, స్త్రీ యొక్క అంతస్థును క్రిందికి దించాడు.

మనం క్రొత్త నిబంధనకు వచ్చినప్పుడు, స్త్రీల పట్ల దేవుడు ఉంచిన గౌరవం ప్రభువైన యేసుద్వారా పునరుద్ధరింపబడింది. (స్త్రీలకు చూపబడిన గౌరవం ప్రత్యేకంగా లూకా సువార్తలో గుర్తించవచ్చు). ప్రభువైన యేసు సిలువపై అందరికొరకు మృతినొందారు. స్త్రీలయొక్క గౌరవాన్ని పునరుద్ధరించే విధానాన్ని ఆయన మరణము పూర్తిగావించింది. సిలువ యొక్క క్రింది భాగంలో భూమి చదును చేయబడింది (గలతీ. 3:26–28).

ఆది సంఘంలో స్త్రీల యొక్క పనికి కొన్ని ఉదాహరణలు యిక్కడ యివ్వబడ్డాయి: పురుషులతోపాటు స్త్రీలు హింసింపబడ్డారు మరియు సువార్త వ్యాపకంలో సహాయపడ్డారు (అపొ. 8:3). ప్రిస్కిల్ల అపొల్లోకు దేవుని మార్గమును మరి పూర్తిగా విశదపరచబడింది (అపొ. 18). ఫిలిప్పు యొక్క నలుగురు కుమార్తెలకు ప్రవచించే కృపావరముంది (అపొ. 21:9). అనేకమంది స్త్రీలు సంఘపు పనివారై యున్నట్టు రోమా 16 ప్రస్తావిస్తుంది, అందులో సంఘంలో పరిచర్యచేసిన ఫీబే పౌలుతో కలిసి పని చేసింది (రోమా 16:1–2). పురుషులు పొందినట్టే కొన్ని అద్భుత వరములు క్రైస్తవ స్త్రీలు పొందారు (1 కొరింథీ. 12–14; 1 కొరింథీ. 11:5) గమనించు: యువొదియ, సుంటుకే అనేవారు సువార్త విషయంలో పౌలుతో పాటు పాలివారైయున్నారు (ఫిలిప్పీ. 4:2–3).

ఏది యెలాగున్నా, ఆదికాండం 3వ అధ్యాయంలో యివ్వబడిన దేవుని ప్రాథమిక చట్టము:

పురుషులు నాయకత్వం వహించడమనేది దాన్ని యిదేదియు మార్చనేరదు: భార్య భర్తల బాంధవ్యంలో, పురుషుడు శిరస్సై యున్నాడు (ఎఫెసీ. 5:22–24, 33; 1 పేతురు 3:1, 5). సంఘములో పురుషులు నాయకులైయుండాలి; పరిశుద్ధాత్మ ద్వారా యివ్వబడిన యోగ్యతలు పెద్దలు అనే ప్రధాన స్థానంనుండి స్త్రీలను తొలిగిస్తున్నాయ్ ("ఏక పత్నీ పురుషుడైన స్త్రీ ఉండలేదు గదా?"). ఆరాధనలో పురుషులే నాయకత్వాన్ని యివ్వాలి (1 కొరింథీ. 14; 1 తిమోతి 2).

నేడు కొందరు స్త్రీలు దేవుడు కోరినదానికంటే ముందుకు వచ్చారు (2 యోహాను 9). అనేక మత శాఖలలో స్త్రీ బోధకులున్నారు. మనం జాగ్రత్తగా ఉండనట్టయితే, ఈ దోషము సంఘాన్ని కూడా తాకవచ్చు.

## ఆలోచింపవలసిన లేఖన భాగాలు

స్త్రీలు సంఘములో నాయకత్వపు పాత్రలను వహించవచ్చునని తలంచేవారు గలతీ. 3:26–28ని కీలకమైన లేఖన భాగంగా ఊహిస్తారు. క్రీస్తునందు అందరు సమానులేయని ఈ లేఖనము చెప్తుతుంది. అయినా, దేవుడు ప్రసాదించిన భార్యభర్తల బాంధవ్యాన్ని గూర్చిగాని, తల్లిదండ్రులు బిడ్డలు అనే బాంధవ్యాన్ని గాని సూచించే ప్రాథమిక బైబిలు బోధను ఈ లేఖనము రద్దుపరచనేరదు. ఉదాహరణకు, నా కుమార్తెలలో ప్రతి ఒక్కరు లేత ప్రాయంలోనే సువార్తకు విధేయులయ్యారు. ఇప్పుడు క్రీస్తునందు మేము సమానులము గనుక వారు యిక లోబడియుండ నవసరంలేదా?

ఆలోచింపవలసిన భాగం: 1 కొరింథీ. 14:34, 35. "స్త్రీలు సంఘములో మౌనముగా ఉండవలెను; వారులోబడియుండవలసినదేగాని, మాటలాడుటకు వారికి సెలవులేదు." ఈ వచనానికి పూర్వచరిత్ర ఏమంటే – కృపావరములను దుర్వినియోగం చేసికొనడంవలన కొరింథులోని ఆరాధనా కూడికల్లో గలిబిలి జరిగింది. ఈ సమస్యకు సాధారణమైన పరిష్కారం: "సమస్తమును క్రమముగాను మర్యాదగాను జరుగనియ్యుడి" అనేది (40 వ.). దీన్ని జరిగించడానికిగాను పౌలు కొన్ని సూత్రాలనిచ్చాడు. వాటిలో ఆరవది స్త్రీలు సంఘంలో మౌనంగా ఉండడం అనేది.

40వ వచనం యొక్క సెట్టింగ్ స్థానిక సంఘానికి సంబంధించినది; సంఘము ఆరాధనకు కూడి వస్తుంది (19, 23, 26, 28 వచనాలను గుర్తించు; సంఘము *ekklesia* అనేదానికి యిక్కడ భావము – "కూడిక," అని! సంఘమనే పదానికి ప్రాథమికమైన భావమదే), "మౌనముగా ఉండాలి" అనేది *siago* అనే గ్రీకుపదంనుండి తర్జుమా చేయబడింది, దానికి అర్థం పూర్తిగా మౌనము.

ముఖ్యమైన మరియొక లేఖన భాగము 1 తిమోతి 2:11–14; 1 కొరింథీ. 14తో దీనికి అనేక సమాంతరాలు ఉన్నాయి. సాధారణమైన అంశము ఆరాధన, ప్రత్యేకంగా ప్రార్థన (1, 8 వచ.). 12వ వచనంలో ఉపదేశము కూడా ప్రస్తావించబడింది. ఏ స్థలంలోనైనా పురుషులు ప్రార్థన చేయవచ్చుననియు, స్త్రీలు ఆలాగున బహిరంగంగా అన్ని స్థలాల్లో చేయడానికి వీలులేదన్నట్టు, ఆ స్థలంలో గుప్తంచేయబడుతుంది. ("ప్రతి స్థలము" అని 1 కొరింథీ. 1:2లో

చెప్పబడింది. క్రైస్తవ స్థలాలను సూచిస్తుంది). “పురుషులు” అనే 8వ వచనంలోని పదం *aner* (పురుషుడు, స్త్రీకి భిన్నమైన అనే భావాన్ని సూచిస్తుంది). అది – *anthropos* కాదు. (మానవాళికి సాధారణంగా ఉపయోగించే పదం 1, 4, 5 వచనాలలో వినియోగింపబడింది). ఇక్కడ సాధారణమైన సెట్టింగ్ మరలా పబ్లిక్: “పవిత్రమైన చేతులెత్తి” అనేది సంఘకూడికలో ప్రార్థనలో నడిపించే వ్యక్తి దేవుని ఎదుట చేతులెత్తి స్థానిక సంఘంపై దీవెన ఉచ్చరించడాన్ని మనస్సుకు తెస్తుంది. మరల స్త్రీలు మౌనంగా ఉండవలసిన అవసరత నొక్కి చెప్పబడింది (12 వ.). ఆటంకపరచుటకే యిక్కడ జారీచేసిన ఉత్తరువు, యితర స్థలాల్లోని పౌలు ఉపదేశాన్ని ఖండించదు: కొన్ని పరిస్థితులలో స్త్రీలు ఉపదేశింపవలసియుంటారు (తీతు 2:3, 4 వగైరాలు).

ఏదియెలాగున్నా, 1 తిమోతి 2, 1 కొరింథీ. 14లో ఉన్నదానికంటే ఎక్కువ సాధారణమైన లేఖన భాగమైయుంది. ఇది స్వభావ లక్షణం మీద ఎక్కువగా ఒత్తిపలకడం జరిగింది. 1 కొరింథీ. 14లో దానికి భిన్నమైన పదం నుండి “మౌనము” అనే మాట తర్జుమా చేయబడింది. అంటే అది *hesuchia* అనేదాని నుండి తర్జుమా చేయబడింది, మాట్లాడడమనేది లేకుండ జేయడానికంటే, స్వభావాన్ని, తత్వాన్ని, సూచించడానికి అది ఉపయోగించబడింది. అది “నెమ్మదిగా” “నిశబ్దముగా” అని తర్జుమా చేయవచ్చు. (NASB, NIV; *hesuchia* అనేదానికి *Vine's Expository Dictionary of New Testament Words*ను చూడు). అదే పదం1 తిమోతి 2:2లో క్రైస్తవులు “నెమ్మదిగా” పని చేసికోవాలని కోరబడడానికి ఉపయోగించ బడింది. “అధికారము చేయుట” అనే ప్రయోగము (KJV) కలపబడింది. అది *authenteo* అనే గ్రీకుపదంనుండి తర్జుమా చేయబడింది అంటే “పై అధికారము కలిగియుండుట” లేక “అధికారము చెలాయించుట” అని అర్థం (NASB, NIV చూడు). సాధారణంగా మరియొకనిపై అధికారం కలిగియుండడాన్ని అది సూచిస్తుంది, కాని, KJV సూచించినట్టు అధికారం చెలాయించడం కాదు. (ఒకవేళ పెద్దలు అలా చేయడానికి అధికారమియ్య ప్రయత్నించినా, స్త్రీ బోధించ కూడదు). ఎందుకంటే, సువార్తికుడు అధికారంతో బోధించాలి (తీతు 2:15), స్త్రీ ఆ స్థాయిలో నిలువ వల్లపడదు. సాధారణమైన వర్తింపుచేయడానికి – స్త్రీలు మాట్లాడవచ్చునని లేఖనం అనుమతించినా, (తీతు 2:3, 4 వగైరాలు), స్థానిక సంఘం యొక్క సందర్భంలో మాట్లాడడానికి, వారు నమ్రత చూపవలసిన అవసరముంది.

కేవలం తన కాలంలోని ఆచారాన్ని పౌలు వెలిబుచ్చలేదని యిక్కడ గుర్తించాలి. పౌలు తన కాలమునాటి ఆచారాలకు దీన్ని ముడివేయలేదుగాని, అతడు ఆదికాడంలోని మొదటి అధ్యాయాలకు వెళ్ళాడు, నిరంతరం ఉండవలసిన దేవుని ఏర్పాట్లను అతడు సూచించాడు.

వాస్తవమైన విషయాలను క్లుప్తంగా చూద్దాం. బహిరంగ సేవలలో స్త్రీలు ప్రత్యేకించి నడిపించకూడదు, ప్లస్, పురుషులపై అధికారాన్ని చెలాయించకూడదు (1 కొరింథీ. 11:2–16). మరోవైపు, స్త్రీలు తమకున్న వరాలుగాని, తలాంతులుగాని, సాధారణంగా బహిరంగముకాని సెట్టింగ్సులోనే సాధకం చేసికొన్నారు (ప్రిస్కిల్ల, అపొ. 18:24–26; ఫిలిప్పు కుమార్తెలు, అపొ. 21:8, 9). ఇప్పుడు ప్రశ్న ఏమంటే, “బహిరంగ సేవకులకు మరియు బహిరంగముకాని పరిస్థితులకు మధ్యగల పరిస్థితులన్నిటిలో స్త్రీలు ఎలా మసలుకోవాలి?” ఇక్కడొక సాధారణమైన సూత్రం ఉంది: ఆరాధనా సెట్టింగులకు వారు ఎంత సమీపంగా ఉంటారో, అంత ఎక్కువగా వారు మౌనంగా ఉండాలి. బహిరంగంకాని సెట్టింగులకు వారు

ఎంత సమీపంగా ఉన్నారో వారు మాట్లాడడం అంతగా రైటౌతుంది. ఈ సూత్రం సమస్యలన్నిటిని పరిష్కరించదు, కాని, ఇది ఆరంభం మాత్రమే.

ప్రాథమిక లేఖన భాగాలను మనం విడిచిపెట్టకముందు, "పరిచారికలు" అనే వారిని గూర్చి కొందరికి ఉన్న ప్రశ్నకు జవాబు చూద్దాం (రోమా 16:1, 2). ఆది సంఘంలో "పరిచారికలు" అని పిలువబడే ఒక పని ఉన్నట్టు ఏ రుజువూ లేదు. నేను ఎరిగినంతవరకు, రోమా16 మాత్రమే క్రొత్తనిబంధనలో "deacon" అనే పదం ఒకేసారి స్త్రీలింగ రూపంలో కన్పిస్తుంది, పెద్దలకు, పరిచారకులకు యివ్వబడిన స్త్రీ పరిచారకులనే వారికి ఏ యోగ్యతలు సూచింపబడలేదు.

క్రొత్త నిబంధనలో అనేక పదాలు సాధారణమైన లేదా ప్రత్యేకమైన భావంతో వినియోగించబడ్డాయని జ్ఞాపకముంచుకోవాలి ఉదా: "సంఘము," "పెద్ద," "యేసు," మొదలైనవి. అలాగే పరిచారకుడు అనేది సాధారణమైన భావంలో కేవలం "సేవకుడు" లేక "దాసుడు" అని అర్థం. ఈ సాధారణమైన భావంలో ఈ పదం సువార్తికులకు, మరియు క్రైస్తవులందరికిని వర్తిస్తుంది. "పరిచారకురాలు" అనే దానికి అక్షరార్థంగా పరిచర్య చేసే స్త్రీ అని భావం. సాధారణమైన భావంలో, పరిచాకురాండ్రు, సమూహంగా సంఘంలో ఉన్నారు: బైబిలు క్లాసు టీచర్స్‌గాని, చర్చ్ సెక్రటరీలుగా గాని, రోగులకు భోజనం తీసికొని వెళ్లేవారుగా గాని, వగైరాలు జీతం పొందేవారుగాని, జీతం పొందనివారుగాని అనేకులుంటారు.

## లేఖనానుసారమైన పడికట్టు రాళ్లుగా కనుగొనే కొన్ని సలహాలు

1. *ఒక అంశం మీద బైబిలు ఏమి చెప్తుతుందో దానినే ఉపదేశించుదాం.*

2. *మన పురుషులు నడిపించేలా ఉపదేశించుదాం.* మన కున్న అతిపెద్ద సమస్య ఏమంటే– స్త్రీలు దాన్ని తీసికోవాలని కోరడం కాదు కాని, పురుషులు నాయకత్వాన్ని ఎలా తీసికోవాలో అలాగు తీసికొనక పోవడమేనని ఒక వ్యక్తి అన్నాడు.

3. *మన స్త్రీలకు తర్ఫీదుయిచ్చే విషయంలో అశ్రద్ధ చేయక ఉందాం.* వారు ప్రార్థించగలిగియుండాలి, ఉపదేశింపగలవారై యుండాలి, వగైరాలు. వారు తలాంతుల విషయంలో మంచి గృహనిర్వాహకులైయుండాలి. సంఘంలోని దైవభక్తిగల స్త్రీలు కుటుంబంలో ఉండవలసిన పరిస్థితుల విషయంలో యౌవన స్త్రీలకు తర్ఫీదుయిస్తూ సహాయపడవలసిన వారైయుంటారు (తీతు 2).

4. *మనం గమనించిన బైబిలు ప్రాథమిక సూత్రాలను అధిగమించకుండ స్త్రీలయొక్క న్యాయ సమ్మతమైన తలాంతులు ఎలా వినియోగింపబడాలనే విషయంలో తీవ్రమైన ఆలోచన చేద్దాం.* సంఘం యొక్క అవసరతల పట్ల మనకు స్త్రీల యొక్క తలాంతుల పెట్టుబడి కావాలి. స్త్రీలు చేసే పని లేకుండ, నేను ఎరిగిన అనేక స్థానిక సంఘాలు తమ కార్యాలు జరిగించ లేకున్నాయి!

## ముగింపు

కాలక్రమంలో సంఘములోనికి అనుగుణ్యంగా ఉండాలని ఒత్తిడితెస్తూ అనేక సవాళ్లు

వస్తూ ఉంటాయి. మన ఉపదేశంల్లోను, ఆచరణల్లోను లేఖనానుసారంగా ఉండునట్లు దేవుడు మనకు సహాయపడునుగాక. దేవుడు తన సంఘంతో ఉండును గాక !

డేవిడ్ రోపర్

## శరీర విషయంలో చనిపోవడం

నీ మంచితనం చెడుగా మాట్లాడబడినప్పుడు, నీ కోర్కెలకు అడ్డుతగిలినప్పుడు,
నీ సలహాను గౌరవించనప్పుడు, నీ అభిప్రాయాన్ని అపహాస్యం చేసినప్పుడు,
కోపం నీ హృదయంలో రేగకుండునట్లు దాని నిరాకరించి, నిన్ను నీవు డిఫెండ్
చేసికోకుండ, దానినంతటిని ప్రేమతోను, శాంతంతోను నిశబ్దంగా తీసికొన్నావు,
*అది శరీర విషయంలో చనిపోవడమంటే.*

ఇతర మనుష్యుల అవసరతలు బహు సమృద్ధిగా తీర్చబడుతూ ఉండగా,
నీ అవసరతలు బహు ఎక్కువగా ఉన్నా దేవుని నీవు ప్రశ్నింపక, నీకు కలిగిన
దానిని బట్టియే కృతజ్ఞత కలిగియున్నట్టయితే,
*అది శరీర విషయంలో చనిపోవడమంటే*

నీకంటే తక్కువ అంతస్థుగలవానినుండి విమర్శను యిష్టపూర్వకముగా
నీవు అంగీకరించినప్పుడు, బాహ్యంగాను, అంతర్యంగాను వినయంతో
నిన్ను నీవు లోబరచుకొని నీ హృదయంలో తిరుగుబాటుగా,
వ్యతిరేకతగాని లేనట్టు కనుగొని నట్టయితే,
*అది శరీర విషయంలో చనిపోవడమంటే.*

---

సూచన

[1]ఇతర చోట్ల మినహాయింపులుండే సాధారణమైన హెచ్చరికలను బైబిలు తరచుగా యిస్తుంది. ఉదాహరణకు, మనము దేశము యొక్క చట్టాలకు లోబడాలి (రోమా 13), అయితే యిక మీదట సువార్త ప్రకటింపకూడదని పేతురు (యోహానులు) ఆజ్ఞాపింపబడినప్పుడు, "మనుష్యుల మాటల కంటే తాను దేవుని మాటలకు లోబడియుండాలని పేతురు బదులిచ్చాడు (అపొ. 5:29). అందులో పరస్పర విరుద్ధముందా? లేదు. రూలు ఏమంటే – దేశము యొక్క చట్టాలకు లోబడియుండుడనే దానికి మినహాయింపేమంటే ... ఆ చట్టాలు దేవుని చట్టాన్ని మీరకుండ ఉన్నప్పుడు 1 కొరింథీ. 14లో మనకు ఒక సాధారణమైన సూత్రం ఉంది: సంఘ కూడికల్లో స్త్రీలు మౌనంగా ఉండాలనేది. పాడుటనుగూర్చి యివ్వబడిన లేఖనభాగాలు దానికి మినహాయింపులు; క్రైస్తవులందరు పాడవలసిందిగా ఆజ్ఞాపించబడ్డారు (కొలస్సీ. 3:16). ఇతరుల ఎదుట ఒప్పుకొనడం అనేది మినహాయింపుగా యివ్వబడింది; అందరూ దాన్ని జరిగించాలి (రోమా 10:9, 10; 1 తిమోతి 6:12; మత్తయి 10:32).